


25న సాలూరు నియోజకవర్గ స్థాయి సమావేశం

ప్రజాశక్తి - పార్వతీపురం

ప్రతిపాదిత సాలూరు నియోజకవర్గ స్థాయి సమావేశం ఈనెల 25న జరగనున్నట్లు డిఆర్ఒ జె.వెంకట్రావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 25న ఉదయం 10 గంటలకు స్థానికకలెక్టర్ కార్యాలయంలో జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు అవుతారని ఆయన పేర్కొన్నారు. అలాగే కురుపాం నియోజకవర్గ స్థాయి సమావేశం ఆగస్టు 1న, పాలకొండ నియోజకవర్గ స్థాయి సమావేశం ఆగస్టు 8న ప్రతిపాదించినట్టు తెలిపారు. పార్వతీపురం నియోజకవర్గ స్థాయి సమావేశం ఈ నెల 18న జరగాల్సి ఉండగా, అనివార్య కారణాల వల్ల వాయిదా పడిందని, తదుపరి తేదీని తెలియజేయనున్నట్టు తెలిపారు.

ఐక్య పోరాటాలతో హక్కులకు రక్షణ

గిరిజన సంఘం మహాసభలో నాయకులు
కురుపాంలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి కురుపాం / గుమ్మలక్ష్మీపురం

తమ స్వార్థ రాజకీయాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులు, చట్టాలపై దాడి చేస్తున్నాయని ఎపి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.చిన్నంనాయుడు అన్నారు. ఐక్య పోరాటాల తోనే హక్కులకు రక్షణ ఉంటుందని అన్నారు. ఎపి గిరిజన సంఘం ఏడో జిల్లా మహా సభలు కురుపాంలో గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రావాడ కూడలి నుంచి స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన హక్కులు, చట్టాలను పాలక వర్గాలు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. కేంద్రప్రభుత్వం అదానీ, అంబానీలకు టూరిజం పేరుతో 23 విద్యుత్ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చిందన్నారు. కంపెనీల పేరుతో అనుమతులు ఇస్తూ అడవి నుంచి గిరిజనులను వెళ్లగొట్టేందుకు ప్రయత్నాలు సాగిస్తోందన్నారు. ఇదే జరిగితే తరతరాల నుంచి అడవిని నమ్ముకొని బతుకుతున్న గిరిజనులు అడవికి దూరం కాక తప్పదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం బోయ వాల్మీకిలను ఎస్‌టి జాబితాలో చేర్చాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపిం దన్నారు. రాష్ట్రంలో అటవీ హక్కు, ఉపాధిహామీ, పీసా చట్టాలకు రక్షణ కరువైందన్నారు. గిరిజన యువతకు నూరుశాతం ఉద్యోగ అవకాశాలు కల్పించే జిఒ 3ను ఎత్తివేసిందన్నారు. సమస్యలపై ప్రశ్నిస్తే మాట్లాడనీయకుండా నిర్బంధం చేసే పాలన సాగుతుందన్నారు.

అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.సత్యనారాయణ మాట్లాడుతూ నూతన విద్యా విధానం పేరుతో రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా మూసివేసిందన్నారు. మూడు, నాలుగు తరగతులను హైస్కూల్లో , ఒకటి రెండు తరగతులు అంగన్వాడీ కేంద్రంలో విలీనం చేస్తున్నాయన్నారు. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లడానికి గిరిజన విద్యార్థులు ఆసక్తి చూపడంలేదని, విద్యకు దూరమవుతున్నారని అన్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని రద్దుచేసి కార్పొరేట్ విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగించే పనిలో బిజెపి ప్రభుత్వం ఉందన్నారు.

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బారావమ్మ మాట్లాడుతూ నేటికీ గిరిజన ప్రాంతాల్లో కనీస మౌలిక వసతుల్లేవన్నారు. డోలీలపై రోగులను వైద్యం కోసం తీసుకొచ్చిన సందర్భాలు కనిపిస్తున్నాయన్నారు. అటవీ ఫలసాయా లను జిసిసి కొనుగోలు చేయక పోవడంతో దళారీలకు అమ్ముకోవాల్సి వస్తుందన్నారు. ఐటిడిఎ, జిసిసి ఆధ్వర్యాన జీడి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. అడవి ఏనుగుల సమస్య ఉన్నా వాటిని తరలించడంలో స్థానిక ఎమ్మెల్యే చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిదేళ్ల పాలనలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందన్నారు. ఐదో షెడ్యూల్లో ఉన్న ఐదు లక్షల ఎకరాల భూమిని గనులు తవ్వడానికి కార్పొరేట్ సంస్థలకు ఇచ్చిందన్నారు. 3.50లక్షల ఉద్యోగాలు రైల్వేశాఖలో ఖాళీగా ఉన్నాయని, వీటిని భర్తీ చేసే ఆలోచన లేకపోవడం దుర్మార్గపు పాలనకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వ రంగాన్ని పూర్తిగా ప్రైవేట్‌పరం చేసే విధానాలను బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఆనాటి శ్రీకాకుళం రైతాంగ పోరాట ఉద్యమంలో త్యాగమూర్తుల పోరాట ఫలితంగా గిరిజన అభివృద్ధికి ఏర్పడ్డ ఐటిడిఎ, జిసిసి సంస్థలు నిర్వీర్యమయ్యే పరిస్థితిలో ఉన్నాయన్నారు. 1/70 చట్టానికి రక్షణ కరువైందన్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణకు గిరిజనులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ఎపి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సీదరపు అప్పారావు, కార్యదర్శి మండంగి శ్రీనివాసరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు మండంగి రమణ, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, గిరిజనులు పాల్గొన్నారు.



మహాసభలో మాట్లాడుతున్న గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నంనాయుడు



కురుపాంలో ర్యాలీ చేస్తున్న గిరిజనులు


మహాసభలో మాట్లాడుతున్న గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు సత్యనారాయణ, సిఐటియు నాయకులు సుబ్బరావమ్మ, రైతు సంఘం నాయకులు ఎం.కృష్ణమూర్తి


రాజకీయ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

నేటి నుంచి ఇంటింటి సర్వే

ప్రజాశక్తి - పార్వతీపురం

ఇంటింటికి ఓటరు జాబితా సర్వే ఈ నెల 21 నుండి జరుగుతుందని కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా పునశ్చరణపై గురువారం స్థానిక కలెక్టరేట్‌లో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ఓటరు సర్వే కుటుంబ పెద్ద నుండి జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో రెండు దశలు ఉన్నాయని, రివిజన్ వ్యవధిలో బిఎల్‌ఒలతో పాటు ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవల్ ఏజెంట్‌ను నియమించాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు సూచించారు. 10 కంటే ఎక్కువ ఫారాలను బిఎల్‌ఒకు సమర్పించకూడదనే షరతులకు లోబడి ఎన్నికల సంఘం బూత్ లెవల్ ఏజెంట్లను అనుమతించిందని చెప్పారు. బూత్ లెవల్ ఏజెంట్లు సమర్పించిన దరఖాస్తులు అన్నింటికీ ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని స్పష్టం చేశారు. చిరునామాను మార్చుకున్న ఓటర్ల వివరాలు, డోర్ నంబర్ అడ్రస్ వెరిఫికేషన్ (10 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న ఇళ్లు) చేస్తారని చెప్పారు. ఇంటి నెంబర్లకు సంబంధించిన ఎంట్రీల సవరణకు ఫారం-8 సేకరిస్తున్నామన్నారు. 2023 జూలై 21 నుండి ఆగస్టు 21వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులతో ఇంటింటా ఓటరు వివరాల విచారణ జరుగుతుందన్నారు. ఆగస్టు 22 నుండి సెప్టెంబరు 29 వరకు ఓటరు కార్డుపై ఫోటో మిస్ మేచింగ్, క్లారిటీ లేకపోవడం, పోలింగ్ కేంద్రాల మార్పు వంటి అంశాలను పరిశీలన జరుగుతుందన్నారు. సమగ్ర ముసాయిదా జాబిత సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 16 వరకు జరుగుతుందని చెప్పారు. ముసాయిదా జాబితా అక్టోబరు 27న ప్రచురిస్తామని, అక్టోబరు 17 నుండి నవంబరు 30 వరకు అభ్యంతరాలు, క్లైమ్‌లు సమర్పించవచ్చని తెలిపారు. అభ్యంతరాలు, క్లైమ్ లు డిసెంబరు 26 నాటికి పరిష్కరిస్తామన్నారు. తుది ఓటరు జాబితాను 2024 జనవరి 5న ప్రచురిస్తామన్నారు. అక్టోబరు 17 నుండి నవంబరు 30 వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని అక్టోబరు 28, 29, నవంబరు 18, 29 తేదీల్లో నిర్వహిస్తామన్నారు. ప్రీ-రివిజన్ కార్యకలాపాల సమయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతి బుధవారం, ఓటరు నమోదు అధికారులు ప్రతి మంగళవారం రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తారని చెప్పారు. కార్యక్రమంలో జెసి ఆర్.గోవిందరావు, డిఆర్ఒ జె.వెంకటరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎం.బాపూజీ నాయుడు (వైసిపి), పారిసర్ల అప్పారావు (బిజెపి), గొట్టాపు వెంకట నాయుడు (టిడిపి), జాగాన భాస్కరరావు (కాంగ్రెస్), పి.రాజశేఖర్ (సి.పి.ఎం), పైలా శ్రీనివాసరావు (జనసేన) తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉద్యోగుల గ్రీవెన్స్

పార్వతీపురం : ఎంప్లాయి గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10 నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు చెప్పారు. ఉద్యోగులు వ్యక్తిగత ఫిర్యాదులతో సహా ఏ రకమైన ఫిర్యాదులనైనా సమర్పించవచ్చుని, ఫిర్యాదులు జగనన్నకు చెబుదాం పోర్టల్లో ప్రత్యేక ఐడిలతో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష

వైసిపి జిల్లా అధ్యక్షులు పరీక్షిత్‌రాజు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని పార్వతీపురం మన్యం జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజు అన్నారు. గురువారం జియ్యమ్మవలస మండలం చినమేరంగిలో జగనన్న సురక్ష కార్యక్రమంపై విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో అర్హత ఉన్న లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందకుంటే వారు నేరుగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పొందవచ్చన్నారు. ఇందులో ఆధార్‌కు మొబైల్ నెంబర్ లింక్, ప్రభుత్వ పథకాలు అందుకోవడంలో సమస్యలు, ఆదాయ, కుల, వివాహ మొదలైన ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చని అన్నారు. జిల్లాలో 15,004 సచివాలయాలు ఉండగా ఇంతవరకూ 10700 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారని, దీనిలో 27 లక్షల ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లను, 24 లక్షల ఆదాయ ధ్రువీకరణ, మరో 3159 ఓబీసీ సర్టిఫికెట్లను, 5199 ఫ్యామిలీ సర్టిఫికెట్లను వాలంటీర్ల ద్వారా అందించామని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమానికి ప్రజలు నుంచి స్పందన వస్తుందన్నారు.

సివిల్స్, గ్రూప్స్ శిక్షణ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - పార్వతీపురం

సివిల్స్, గ్రూప్ 1,2 పరీక్షలకు శిక్షణ ఇచ్చేందుకు ఎపి స్టడీ సర్కిల్ నిర్ణయించిందని జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారిత అధికారి ఎం.డి.గాయాజుద్దీన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రానికి చెందిన ఎస్‌టి, ఎస్‌సి, ఇతర కులాలకు చెందిన అభ్యర్థులు ఇందుకు అర్హులని, వారి వార్షిక ఆదాయం రూ.6 లక్షలు మించరాదని ఆయన చెప్పారు. డిగ్రీ పూర్తి చేసి అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఆగస్టు 5లోగా http://apst-dc.apcfss.in వెబ్‌సైట్ లో ఆన్‌లైన్‌లో సమర్పించాలని పేర్కొన్నారు.

లక్ష్మీసాగరం చెరువు గండి పూడ్చివేత

హర్షం వ్యక్తం చేసిన రైతులు

ప్రజాశక్తి - సాలూరు

మండలంలోని కూర్మరాజుపేటలో లక్ష్మీసాగరం చెరువు గండిని పూడ్చివేశారు. గత కొద్దిరోజులుగా రైతులు ఆందోళనకు గురికావడం, డిప్యూటీ సీఎం రాజన్నదొరకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆయన ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గురువారం ఇరిగేషన్ డిఇ శ్రీనివాసరావు, విఆర్ఎస్ డిఇ సురేష్, ఎఇలు షేక్ ఆలీ, బి.తిరుపతిరావు చెరువు చప్టాకు కొట్టిన గండిని పరిశీలించారు. చెరువు పక్కనే ఉన్న పామాయిల్ తోట యజమాని గోపిరాజు, ఆయకట్టు రైతులతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. పట్నాయికుని చెరువు మిగులు జలాలు లక్ష్మీసాగరంలోకి చేరుతున్నాయని, దీనివల్లే చెరువు సామర్థ్యం మించి నీరు చేరుతున్నదని ఇరిగేషన్ అధికారులు చెప్పారు. చెరువు చప్టా నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పామాయిల్ తోట ముంపునకు గురి కాకుండా తోట వైపు గట్టు నిర్మించేందుకు ఉపాధి హామీ కింద ప్రతిపాదిస్తామని హామీ ఇచ్చారు. డిప్యూటీ సిఎం రాజన్నదొర ఆదేశాల మేరకు ఇరిగేషన్ అధికారులు చెరువు పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడంపై ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

త్వరితగతిన భూ రీసర్వే పనులు

ప్రజాశక్తి - పార్వతీపురం

రీ సర్వే రెండో విడత జిల్లాలో 152 గ్రామాల్లో సర్వే పనులు త్వరితగతిన జరుగుతున్నాయని, మ్యుటేషన్ పూర్తి చేయడం జరిగిందని, సర్వే పనులు సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పలు ప్రభుత్వ కార్యక్రమాలను సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి ఆర్.గోవిందరావు, పంచాయతీ రాజ్ ఇఇ డా.ఎం.వి.ఆర్.కష్ణాజి, డిఎంహెచ్ఒ బి.జగన్నాథరావు, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

పిఎం యశస్వి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - కలెక్టరేట్

ప్రధానమంత్రి యంగ్ అచీవర్స్ స్కాలర్ షిప్ 2023 - 24 (పి.యం.యశస్వి)ల ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనకబడిన తరగతులు, సాధకారధికారిత అధికారి ఎస్.కృష్ణ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసారు. ఒబిసి, ఈబిసి, డిఎన్‌టి (డి నోటిఫైడ్ జాతులు, సంచార జాతులు, పాక్షిక సంచార జాతుల గిరిజనులు) విద్యార్థులకు దేశ వ్యాప్తంగా 30 వేల స్కాలర్ షిప్పులు మంజూరుకు ఉద్దేశించిన పథకం అన్నారు. కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ ఉపకార వేతనాలు ప్రవేశ పరీక్షలో ప్రతిభ ఆధారంగా మంజూరు చేయనుందని చెప్పారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ 2023 ద్వారా పి.యం.యశస్వి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. వార్షిక ఆదాయము రూ. 2.50 లక్షలు మించకూడదని, టాప్ క్లాస్ స్కూల్‌ల్లో 9,10 తరగతుల విద్యార్థులకు ఏడాదికి రూ.75 వేలు, ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ తరగతుల విద్యార్థులకు ఏడాదికి రూ.లక్షా25వేలు అందిస్తున్నామన్నారు.



తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులు

హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన విద్యార్థుల ధర్నా

ప్రజాశక్తి - సాలూరు

ఎస్టీ, ఎస్సీ, బిసి సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన విద్యార్థులు గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డి.పండు ఆధ్వర్యాన విద్యార్థులు బోసుబొమ్మ జంక్షన్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పండు మాట్లాడుతూ పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో తాగునీటి కొరత వుందని, అక్కడ హేండ్ బోరు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లలో ఎఎన్ఎంలను నియమించాలని కోరారు. మెనూ ఛార్జీలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గిరిజన యూనివర్సిటీని సాలూరు ప్రాంతంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ బాలమురళీకృష్ణకి వినతిపత్రం అందజేశారు.

వైసిపి ప్రచార కమిటీకి గొర్లి గుడ్‌బై!

కౌన్సిలర్ పదవికీ రాజీనామా యోచన
నాయకత్వం పై తీవ్ర అసంతృప్తి



ప్రజాశక్తి - సాలూరు

వైసిపి జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ పదవికి రాజీనామా చేయాలని సీనియర్ నాయకులు గొర్లి జగన్మోహన్ రావు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన తన అభిప్రాయాన్ని డిప్యూటీ సిం రాజన్నదొరకి తెలియజేసినట్లు సమాచారం. పట్టణ పార్టీలో గత కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలపై గొర్లి జగన్మోహన్ రావు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వయోభారం దృష్ట్యా జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ బాధ్యతలు నిర్వహించలేనని ఆయన పైకి చెబుతున్నారు. అయితే రాజన్నదొర తీరుపై కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో గతంలో జరిగిన ఎండియు ఆపరేటర్ పోస్టుల భర్తీలో తన సిఫార్సుకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం, ఇటీవల ఆశా వర్కర్ల భర్తీలోనూ తన మాటకు విలువ లేకపోవడం పట్ల గొర్లి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఎండియు ఆపరేటర్ పోస్టుల విషయంలో ఒక పోస్ట్ ఇస్తామని నమ్మించి మోసం చేయడంతో వార్డు ప్రజల వద్ద తాను చులకనయ్యానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆశావర్కర్ల భర్తీలోనూ తన వార్డుకు సంబంధించిన పోస్ట్‌ను ఇంకొకరికి అమ్ము కోవడంతో మరింత అసంతృప్తికి గురైనట్లు తెలుస్తోంది. ఆయన మాట చెల్లుబాటు కాకపోవడంతో తీవ్ర అసంతప్తికి గురయ్యారు. మృదు స్వభావి, ముక్కుసూటిగా మాట్లాడే నాయకుడిగా గుర్తింపు వున్న గొర్లి అవసరమైతే మున్సిపల్ కౌన్సిలర్ పదవికీ రాజీనామా యోచనలో వున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

గిరిజన ఉత్సవాలు గౌరవంగా జరపాలి

ప్రజాశక్తి - బెలగాం

గిరిజన సంఘాల నాయకులను, గిరిజన పెద్దలను గౌరవిస్తూ గిరిజన సంస్కృతి, సాంప్రదాయం, ఆచార వ్యవహారాలు ఉట్టి పడేల గిరిజన ఉత్సవాలు నిర్వహించాలని పలువుర ంగిరిజన సంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహనకు సంబంధించి గిరిజన సంఘాల నాయకులతో గిరిమిత్ర భవనంలో సమావేశం ఎపిఎం సురేష్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ గతంలో జరిగిన గిరిజన ఉత్సవాల్లో గిరిజనులకు జరిగిన అవమానకర పరిస్థితులు వివరించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణమూర్తి, పువ్వల సత్యనారాయణ, నిమ్మక సింహాచలం, బిడ్డిక తమ్మయ్య, మంచాల పారమ్మ, కోలక గౌరమ్మ, పాలక రంజిత్‌కుమార్, పల్ల సురేష్, దుక్క సీతారాం,ఆరిక చంద్రశేఖర్, ఇంటికొమ్మల రామకష్ణ, తాడంగి సాయిబాబు, ఆరిక ప్రభాకరరావు, సీతారాం, రమణ, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేసే వరకూ పోరాటం

మున్సిపల్ కార్యాలయాల వద్ద కార్మికుల రిలేనిరాహార దీక్షలు

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

తమను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేసేంత వరకూ పోరాటం కొనసాగిస్తామని మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు స్పష్టం చేశారు. గురువారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.ఇందిర ఆధ్వర్యంలో మహిళా కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ రిలే నిరాహార దీక్షను ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎన్.శంకర్రావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సింహాచలం, మల్లేష్ మహిళలకు దండ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగా కార్మికవర్గానికి ఎన్నో హామీలు ఇచ్చారని, పర్మినెంట్ చేసే సమయానికి మున్సిపల్ కార్మికులను కాకుండా మిగిలిన వారిని చేసి చేతులు దులుపుకోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆప్కాస్ విధానాన్ని తీసుకొచ్చి కార్మికుల పొట్టకొట్టే చర్యలు పెట్టారని, చనిపోతున్న కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఆప్కాస్ అడ్డుకుంటుందని, ఆప్కాస్‌ను రద్దుచేసి మున్సిపాలిటీల్లో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చిన న్యాయం చేయాలని, పర్మినెంట్ చేసే వరకు సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిలే నిరాహార దీక్షకు ఐద్వా జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీదేవి మద్దతు తెలియజేస్తూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలన్నారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు కె.రాజేశ్వరి, మధ్యాహ్నం భోజన కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు తులసి మద్దతు తెలిపారు. సిఐటియు నాయకులు ఇందిర మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించకుంటే ఈనెల 27న మున్సిపల్ కార్యాలయాల ఆందోళన, ఆగస్టు 7న కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎం.నిర్మల, పి.ప్రమీల, పి.సుజాత, భవానీ, ఉప్పలమ్మ, చిట్టమ్మ, సభ్యులు, పట్టణ పౌరు సంక్షేమ సంఘం నాయకులు పాకల సన్యాసిరావు పట్టణ నాయకులు సంచాన ఉమా దీక్షలకు మద్దతు తెలిపారు.

పాలకొండ:మున్సిపల్ ఆప్కాస్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని , చనిపోయిన కార్మిక కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, పట్టణంలో కార్మిక సంఖ్య పెంచాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక నగర పంచాయతీ కార్యాలయం ఎదుట ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సిఐటియు మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు బి.అమరవేణి దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. పాలకొండ మహిళ న్యాయవాది పి.పద్మలత, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్. హిమాప్రభ, ప్రాజెక్టు అధ్యక్షులు జి.జెస్సీ భాయ్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కె .గౌరీశ్వరి దీక్షలో కూర్చున్న మహిళలకు పూలదండలు వేశారు. చనిపోయిన కార్మిక కుటుంబాల సభ్యులు పడాల మల్లేశ్వరి, పడాల రాజమ్మ వారి భర్తల ఫోటోలతో కూర్చున్నారు. పడాల విమల, చింతల శ్రీదేవి, చింతల కష్ణవేణి, చింతల పున్నమ్మ, చింతల శారద, పడాల శాంతకుమారి, పడాల కమలమ్మ తదితరులు దీక్షలో ఉన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు పడాల భాస్కరరావు, చింతల సంజీవి, పడాల వేణు ,చింతల సురేష్ తదితరులు ఉన్నారు.

సాలూరు: స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఎన్వైనాయుడు ఆధ్వర్యాన మహిళా కార్మికులు నిరాహార దీక్ష చేపట్టారు. జిల్లా కార్యదర్శి ఎన్వైనాయుడు, పట్టణ అధ్యక్షుడు టి.రాముడు, కార్యదర్శి టి.శంకరరావులు దీక్షలో మహిళా కార్మికుల మెడలో పూలదండలు వేసి మద్దతు తెలిపారు. ఈ సంధర్భంగా ఎన్వైనాయుడు మాట్లాడుతూ మరణించిన కార్మికుల కుటుంబాలకు చెందిన వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు జాప్యం చేస్తున్నారని చెప్పారు. మున్సిపాలిటిలో పని చేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు టి.ఇందు, శ్రామిక మహిళా కన్వీనర్ టి.స్వప్న పాల్గొన్నారు.


పార్వతీపురంలో దీక్షల్లో పాల్గొన్న మహిళా కార్మికులు, నాయకులు




సాలూరులో దీక్షలను ప్రారంభిస్తున్న సిఐటియు నాయకులు ; పాలకొండలో దీక్షల్లో పాల్గొన్న మున్సిపల్ మహిళా కార్మికులు, నాయకులు

సమస్యలపై విఆర్ఎల దీక్షలు

ప్రజాశక్తి - కురుపాం

స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఎలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్ఎల న్యాయపరమైన సమస్యలైన పేస్కేల్, కనీసవేతనం రూ.26వేలు చెల్లించాలని, నామిని విఆర్ఎలను విఆర్ఎలుగా గుర్తించి, అర్హులను విఆర్ఒ, అటెండర్, వాచ్ మాన్, డ్రైవర్) ఉద్యోగోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. డిఎతో కూడిన వేతనం చెల్లించి, 65 ఏళ్లు దాటి మరణించిన కుటుంబంలో కాంపాసినెట్ కింద ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఈ దీక్ష చేపడుతున్నామని తెలిపారు. ఈ సమస్యలపై ఆగస్టు 7,8 తేదీల్లో కలెక్టరేట్ వద్ద చేపట్టబోయే దీక్షలకు విఆర్ఎలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో విఆర్ఎల సంఘ జిల్లా అధ్యక్షులు జి.ఈశ్వరరావు మండలంలో గల విఆర్ఎలు పాల్గొన్నారు .

సీతానగరం : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎపి గ్రామ రెవెన్యూ సహాయకులు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జి. వెంకటరమణ మాట్లాడారు. కార్యక్రమంలో విఆర్ఎల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వడ్డీ సూరయ్య, బి జోగులు, విఆర్ఎలు తోట నాగయ్య, లక్ష్మ, చిట్టెమ్మ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం రూరల్ : దీర్ఘకాలంంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయంలో విఆర్ఎల రిలేనిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మండంగి ఆదినారాయణ మాట్లాడుతూ విఆర్ఎల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలంలోని విఆర్ఎలంతా పాల్గొన్నారు.

సాలూరు: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విఆర్ఎలు గురువారం నిరాహారదీక్షలు చేపట్టారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్వైనాయుడు, విఆర్ఎల సంఘం నాయకులు పాపారావు తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన దీక్షలను ప్రారంభించారు. కార్యక్రమంలో విఆర్ఎల సంఘం నాయకులు మోహనరావు, రాములమ్మ పాల్గొన్నారు.

పాలకొండ రూరల్: స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్ఎలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సిఐటియు మండల సమన్వయ కమిటీ కార్యదర్శి కాద రాము విఆర్ఎల సమస్యలను పరిష్కరించని పక్షంలో తమ ఆందోళన ఉధృతం చేస్తారని హెచ్చరించారు. దీక్షలకు ప్రభుత్వం స్పందించకపోతే చలో కలెక్టరేట్ చలో అసెంబ్లీ కార్యక్రమాలు కూడా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్.గోపి, బి.రామయ్య, ఆర్. ప్రసాదు, డి.పారమ్మ, పార్వతమ్మ, ఎండమ్మ తదితరులు పాల్గొన్నారు.

బలిజిపేట : సమస్యలు పరిష్కారం కోరుతూ విఆర్ఎలు స్థానిక తహశీల్దార్ రిలేనిరాహారదీక్షలు జరిగాయి. ఈ దీక్షలను ఉద్దేశించి విఆర్ఎల సంఘం మండల అధ్యక్షులు టి బాబూరావు మాట్లాడుతూ విఆర్ఎఒ సంఘం సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విఆర్ఎలు రామయ్య, శ్రీను, సుధ, నారాయుడు, జ్యోతి, తదితరలు పాల్గొన్నారు



కురుపాంలో దీక్షలను ప్రారంభిస్తున్న సిఐటియు జిల్లా ప్రధాన క్యాదర్శి





బలిజిపేట, సీతానగరం తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన తెలుపుతున్న విఆర్ఎలు



అధికారులతో మాట్లాడుతున్న పిఒ కల్పనాకుమారి

ప్రాధాన్యత భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజాశక్తి - పాలకొండ రూరల్

ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఐటిడిఎ పిఒ కల్పనాకుమారి అన్నారు. మండలంలోని అంపిలి, గోపాలపురం గ్రామాల్లోని సచివాలయ భవనాల పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ భవన నిర్మాణంలో నాణ్యత లోపించకూడదన్నారు. ఆఖరుదశలో ఉన్న భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి అప్పగించాలన్నారు. అనంతరం పాలకొండ నగర పంచాయతీలో ఆశ్రమ పాఠశాల నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పిఒ పరిశీలించారు. స్థల వివాదం కేసు కోర్టులో ఉన్నందున వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థల వివాదాన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకొంటామని అన్నారు. ఆమె వెంట గిరిజన సంక్షేమశాఖ ఇఇ సింహాచలం, డిఇ, ఎఇ, తహశీల్దార్ పి.సోమేశ్వరరావు తదితరులు ఉన్నారు.



గుమ్మలక్ష్మీపురం : రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - కురుపాం

మండలంలోని వబ్బంగి పంచాయతీలో గల గానలికి రూ.60 లక్షలతో కొత్తగా మంజూరైన బిటి రోడ్డు పనులను స్థానిక ఎమ్మెల్యే పి.పుష్ప శ్రీవాణి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వల్ల గిరిజన గ్రామాల ప్రజలకు రోడ్డు సౌకర్యం కలుగుతూ రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జెడ్పిటిసి సభ్యులు జి.సుజాత, జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ నిసార్, వాణిజ్య విభాగాల వైసిపి జిల్లా అధ్యక్షులు అంధవరపు కోటేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జిలాని, మేజర్ పంచాయతీ సర్పంచ్ జి.సుజాత, ఉప సర్పంచ్ షేక్ఆదిల్, మండల కన్వీనర్ ఐ. గౌరీశంకర్, వైసిపి మైనార్టీ విభాగ నాయకుల షేక్ నూర్షేక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : మండలంలోని లక్కగూడ పంచాయతీ సదునుగూడకు చెందిన రూ.75 లక్షల వ్యయంతో మంజూరైన 1000 మీటర్ల బిటి రోడ్డు పనులను స్థానిక ఎమ్మెల్యే పి. పుష్ప శ్రీవాణి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం వల్ల గిరిజన గ్రామాల ప్రజలకు రహదారి సౌకర్యం కలుగుతూ రాకపోకలకు ఇబ్బందులేకుండా ఉంటుందన్నారు. కేదారిపురం సర్పంచ్ తులసమ్మ భర్త అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపిపి కె.దీనమయ్య, జెడ్పిటిసి ఎం.రాధిక, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్యంతో మెరుగైన ఫలితాలు

ప్రజాశక్తి - సీతానగరం

సీజనల్గా వచ్చే రోగాలకు ఆయుర్వేద వైద్యంతో చక్కని ఫలితాలుంటాయని బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి అన్నారు. ఈ మేరకు నిడగల్లులో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ హేమాక్షి పలు అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి తనిఖీలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, ఆయాసం, మలబద్ధకం, వాత సమస్యలు, జీర్ణ కోశ సంబంధిత సమస్యలకు మందులు అందజేశారు. ఆయుర్వేద వైద్యంతో కలిగే ఉపయోగాలు ప్రజలకు వివరించారు. ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే వ్యాధులకు ఈ మందులు మంచి ఉపశమనాన్ని కలిగిస్తాయన్నారు. అనంతరం ఆమె స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పించారు. రోగనిరోధకశక్తిని వృద్ధి చేయడంలో తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది పద్మ, రూప, నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి - బలిజిపేట

మండలంలోని చిలకలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు రెండో విడత పనులను ఎంఇఒ సామల సింహాచలం గురువారం పరిశీలించారు. నాడు నేడు రెండో విడతలో మంజూరైన అదనపు తరగతి గదుల నిర్మాణం, మరుగుదొడ్లను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని హెచ్ఎంను సూచించారు. పాఠశాలకు పంపిణీ చేసిన సెమిస్టర్ 2 పాఠ్యపుస్తకాల పంపిణీని పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం మజ్జి గౌరీ శంకర రావు, ఉపాధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైకార్ బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - కురుపాం

గిరిజనులు తీసుకున్న ట్రైకార్ రుణాల బకాయిలను వెంటనే చెల్లించాలని గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర ట్రైకార్ జనరల్ మేనేజర్ మణికుమార్ అన్నారు. గురువారం స్థానిక వైకెపి కార్యాలయం వద్ద ట్రైకార్ రుణాలు తీసుకున్న లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు ఎవరైతే రుణాలు తీసుకున్నారో వారు తక్షణమే రుణాలు చెల్లించాలని, లేదంటే అపరాధ రుసుంతో వసూలు చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో జోనల్ మేనేజర్ కృష్ణవేణి, ఐటిడిఎ ఎపిఒ సురేష్ కుమార్, ఎటిడబ్ల్యుఒ చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ


ప్రజాశక్తి - జెలగాం

గిరిజనుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని జనసేన నాయకులు కోరారు. గురువారం ఆ పార్టీ జిల్లా నాయకులు వంగల దాలి నాయుడు, అన్నాబత్తుల దుర్గాప్రసాద్ ఐటిడిఎ కార్యాలయంలోని డిప్యూటీ డిఎంహెచ్ఒ గంట వెంకట రమణకు వినతిని అందజేశారు. దీనికి స్పందించిన ఉప వైద్య ఆరోగ్యశాఖ మాట్లాడుతూ ఇప్పటికే అప్రమత్తంగా ఉన్నామని, గిరిజనులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

దోమల నివారణకు స్ప్రేయింగ్

ప్రజాశక్తి - సీతంపేట

దోమల నివారణకు స్ప్రేయింగ్ చేస్తున్నట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి జె మోహనరావు అన్నారు. వర్షాలు కారణంగా దోమలు అధికంగా ఉండడంతో రెండో విడత ఎసిఎమ్ స్ప్రేయింగ్ శాంతినగర్ వీధి, ఐటిడిఎ క్వార్టర్లు, తహశీల్దార్, డిడి, వెలుగు తదితర కార్యాలయాల్లో గురువారం పిచికారీ చేయించారు. అలాగే ఇళ్లలోనూ ఎసిఎమ్ పిచికారీ చేయించుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని కోరారు. మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, వైరల్ జ్వరాలు రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి ఇంటిలోకీ ఈ మందు పిచికారీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో దోమలూరు పిహెచ్సి వైద్యాధికారి భానుప్రతాప్ పాల్గొన్నారు. ఎపిఆర్ కాలేజీ లో కళ్ల కలకలు కారణంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగభూషణరావు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఐటిడిఎ కార్యాలయంలో స్ప్రేయింగ్ చేయిస్తున్న సబ్ యూనిట్ అధికారి

ఓటరు సర్వే పారదర్శకంగా జరగాలి

ప్రజాశక్తి - సీతంపేట

ఓటర్ల సర్వే పక్కాగా, పారదర్శకంగా జరగాలని ఐటిడిఎ పిఒ కల్పనాకుమారి అన్నారు. గురువారం మండలంలోని జి.గుమ్మడ, డబర గ్రామాల్లో జరుగుతున్న ఓటరు సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా పిఒ మాట్లాడుతూ ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా అన్నీ పరిశీలించాలన్నారు. సర్వేలో కేవలం బిఎల్ఒలు మాత్రమే పాల్గొనాలన్నారు. సర్వే చేసిన నివేదికలను ప్రతిరోజు తహశీల్దార్ కార్యాలయానికి సమర్పించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కురుపాం: ఈనెల 21 నుంచి ఆగస్టు 21 వరకు చేపడుతున్న డోర్ టు డోర్ ఓటర్ల సర్వేకు రాజకీయ నాయకులంతా సహకరించాలని సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నియోజకవర్గంలో గల ఐదు మండలాల రాజకీయ నాయకులకు, అధికారులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఓటర్ల డోర్ టు డోర్ సర్వేలో సిబ్బందికి సహకరించి కొత్త ఓటర్ల నమోదు, చనిపోయిన ఓటర్లను తొలగించడానికి సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నేడు పనస నందివాడలో జగనన్న సురక్ష

ప్రజాశక్తి - వీరఘట్టం


మండలంలోని పనస నందివాడ, నీలానగరం ఈనెల 22న జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ జి.జయంత్ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులంతా సమయం పాటించి విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

జగనన్న సురక్షతో సత్వర సేవలు

ప్రజాశక్తి - పాచిపెంట

ప్రజల కష్టాలను తెలుసుకొని వారికి కావాల్సిన సర్టిఫికెట్లు ఉచితంగా అందించడమే కాకుండా అర్హత కలిగిన ప్రతి ఒకరిని గుర్తించి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్యోద్దేశమని డిప్యూటీ సిఎం పి.రాజన్నదొర అన్నారు. మండలంలోని పాంచాలిలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్యోద్దేశమన్నారు. జగనన్న సురక్ష ప్రజలకు ఒక వరమని, అర్హత ఉండీ పథకాలు పొందలేని వారికి ఒక అవకాశంగా నిలుస్తుందని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఆయన ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బి.ప్రమీల, ఎంపిపి ప్రతినిధి చిన్నబాబు, తహశీల్దార్ రాజశేఖర్, జెఎసి కన్వీనర్ గౌరీశ్వరరావు, వైస్ ఎంపిపి రవీంద్రనాథ్, సర్పంచులు, ఎంపిటిసిలు, స్థానిక మాజీ సర్పంచ్ నారాయణరావు, పెద్దిబాబు, వెంకట్రావు, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

వీరఘట్టం : జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందిని స్థానిక ఎమ్మెల్యే వి.కళావతి, ఎమ్మెల్సీ పి.విక్రాంత్ అన్నారు. మండలంలోని వండువలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అలాగే నర్సిపురం గ్రామంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువ పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్లు ఎం.కల్యాణి, కె.సత్యవతి, ఎంపిపి డి.వెంకటరమణనాయుడు, జెడ్పిటిసి జంపు కన్నతల్లి - ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపిపి పి.విజయకుమారి, భార్గవ్, డిఆర్డిఏ పిడి పి.కిరణ్కుమార్, తహశీల్దారు సిహెచ్ సత్యనారాయణ, ఎంపిడిఒ జి.జయంత్ ప్రసాద్, సచివాలయ కార్యదర్శులు సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ధ్రువపత్రాన్ని అందజేస్తున్న రాజన్నదొర

సీతానగరం : మండలంలోని లచ్చయ్యపేట గ్రామ సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష క్యాంప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జగనన్న సురక్ష క్యాంప్ ద్వారా అర్జీ పెట్టుకున్న అర్హులకు మంజూరైన 11రకాల సేవల ధ్రువీకరణ పత్రాలను ఆర్జీదారులకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పిటీసీ మామిడి బాబ్జీ, ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, వైస్ ఎంపిపిలు, పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, స్థానిక సర్పంచ్ చింతాడ కృష్ణ, ఎంపిటిసి అక్కపోలు సింహాచలం, ఎంపిడిఒ ప్రసాద్, మండల సీనియర్ నాయకులు అంబటి కృష్ణమూర్తి, పోల ఈశ్వరనారాయణ, ఆర్వి, ఎం.రామకష్ణ, మర్రాపు ధనుంజయ్, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరలు పాల్గొన్నారు.

గిరిశిఖర వనకాబడిలో జగనన్న సురక్ష

గుమ్మలక్ష్మీపురం : మండలంలోని గిరిశిఖర వనకాబడి పంచాయతీలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ కొత్తమ్మ అధ్యక్షతన నిర్వహించారు. తహశీల్దార్ బృందం పాల్గొన్నారు. జగనన్న సురక్షా ద్వారా 11రకాల సర్టిఫికెట్లు అందించడం అదృష్టమని తహశీల్దార్ జె.రాములమ్మ అన్నారు. అనంతరం అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఇదిలాఉంటే జగనన్న సురక్షా కార్యక్రమం నేపథ్యంలో మండలంలో రోడ్డు పక్క పంచాయితీలకే ప్రత్యేక అధికారులు పరిమితమయ్యారని పలువురు ఆరోపించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్డి జి.జగదీష్ కుమార్, ఎపిఎం శివరామకృష్ణ, కార్యదర్శి రామకృష్ణ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,పాల్గొన్నారు.

సాలూరు రూరల్ : మండలంలోని గంజాయిభద్ర పంచాయతీ నేరళ్లవలస సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైస్ ఎంపిపి రెడ్డి సురేష్ సుమారు 250 మంది లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్పర్సన్ దండి అనంతకుమారి, ఎంపిడిఒ ఎ.రమాదేవి, వైసిపి నాయకులు దండి శ్రీనివాసరావు, సువ్వాడ భరత్ శ్రీనివాస రావు, సువాడ రామకృష్ణ, బోసు తదితరులు పాల్గొన్నారు.

జిల్లేడువలసలో....

మండలం జిల్లేడు వలస సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. లబ్ధిదారులకు కురుకూటి ఎంపిటిసి సభ్యులు గెన్నెల సుబ్బారావు ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్డి పి.రమణమూర్తి, కారాడవలస సర్పంచ్ గెమ్మెల శంకర రావు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

పట్టణంలోని 28వ వార్డు చినదేవరవీధిలో 15వ ఆర్థిక సంఘం నుంచి విడుదలైన రూ.4 లక్షల నిధులతో సిసి రోడ్డు, కాలువ అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆ వార్డు కౌన్సిలర్ మజ్జి శశికర్తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి, 30 వార్డుల్లోని సమస్యలను గుర్తించి ఆయా వార్డుల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో భాగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా ఈ వార్డు ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన దిశగా ఈ పనులకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బి.గౌరీశ్వరి, పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, స్థానిక కౌన్సిర్లు, కో ఆప్షన్ సభ్యులు, జెసి ఎస్ కన్వీనర్ జి. మాధవరావు, సీనియర్ నాయకులు రెడ్డి రవికుమార్, ఎస్విఎస్ఎన్ రెడ్డి, పి.శ్రీనివాసరావు, సఫి, ఎస్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

బందలుప్పి-అంటి వలస రోడ్డు పనులు ప్రారంభం

పార్వతీపురం రూరల్ : నాలుగేళ్ల క్రితం అర్థాంతరంగా నిలిపివేసిన మండలంలోని బందలుప్పి - అంటి వలస బీటీ రోడ్డు పనులను రూ.1.90 లక్షల వ్యయంతో తిరిగి నిర్మించేందుకు పనులను ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ అంటివలస - వీరభద్రపురం బిటి రహదారితో పాటు మండలంలో 11 రోడ్ల పనుల నిధులన్నీ స్వాహా చేసేసి పనులు ఆధారంతరంగా ఆపేసిన రహదారులను తిరిగి తమ హయాంలో నిర్మాణాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, సీనియర్ నాయకులు యాళ్ల ఈశ్వర ప్రతాప్, ఎంపిపి ప్రతినిధి మజ్జి శేఖర్, సర్పంచ్ గొర్జి రాజేంద్ర ప్రసాద్, స్థానిక వైసిపి నాయకులు యాళ్ల శ్రీరాములు నాయుడు, బి.శేఖర్, వి.రామకృష్ణ, ఎ.వెంకటరమణ, నల్లం నాయుడు, డి.నారాయణరావు, నల్ల గణపతి, పిఆర్ ప్రాజెక్ట్స్ డిఈ, ఏఈ, గుత్తేదారులు శివరామరాజు వివిధ గ్రామాల వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

అక్కసుతోనే అడ్డగింత

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

గిరిజన గ్రామాల్లో తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు చూపిస్తున్న ఆదరణ తట్టుకోలేక అక్కసుతోనే కొంతమంది తన కారును అడ్డుకోవడానికి ప్రయత్నించారని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. గురువారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ గ్రామంలోని నాటు సారా రవాణా పూర్తిగా అరికట్టడంతో, వారి వ్యాపారాలకు అడ్డుతగులుతున్నామని కొంతమంది గ్రామంలోని లేని సమస్యలను సృష్టించి, తనపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. గ్రామంలో నీటి సరఫరాకు ఎటువంటి అంతరాయం లేదని గ్రామస్తులే తనకు తెలిపారన్నారు. అంతేకాకుండా గురువారం గ్రామీణ నీటి సరఫరా అధికారులు గ్రామంలో పర్యటించి నీటి కొరత లేదని స్పష్టం చేశారన్నారు. ప్రచారం కోసం ఇలాంటి దివాళా కోరు పనులకు దిగితే తాము, తమ కార్యకర్తలు, నాయకులు వారికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

ముత్యాల జంక్షన్ నుంచి రోడ్డు వేయాలి

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలోని ముత్యాలు సెంటర్ నుండి కోతం వరకు రోడ్ పరిస్థితి దారుణంగా ఉందని గిరిజన సంఘం నాయకులు ఎం.తిరుపతి రావు గురువారం ఒక ప్రకటన తెలిపారు. రాళ్లు తేలిన రహదారిపై ప్రజలు ఎలా ప్రయాణిస్తారని ప్రశ్నించారు. కనీసం వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇలా రహదారులు దారుణంగా ఉన్నాయని తెలిపారు. గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులు కూడా సంతకు తీసుకురాలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రహదారులు మంజూరు చేయాలని కోరారు



సమావేశంలో మాట్లాడుతున్న జగదీశ్వరి

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి - కురుపాం

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ తోయక జగదీశ్వరి అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద నిర్వహించిన ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి ఓటర్ల తనిఖీ కార్యక్రమానికి ప్రతి బూత్ ఇన్చార్జిలు, బిఎల్ఒలుగా అనుసరించి హౌస్ మ్యాపింగ్ చేయాలన్నారు. సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ కెవి కొండయ్య, పోల్మేనేజ్మెంట్ పోలూరు శ్రీనివాసరావు, మన టిడిపి యాం ట్రైనర్ సుకేష్ చంద్రపండా, బూత్ యూనిట్ క్లస్టర్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

వీరఘట్టం : ఎప్పుడు ఎన్నికలు జరిగినా మనం సిద్ధంగా ఉండాలని టిడిపి పాలకొండ నియోజకవర్గం బాధ్యులు నిమ్మక జయకృష్ణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి కార్యాలయంలో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేట్ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు, నాయకులు పొన్నాడ నాగేశ్వరరావు, జామి లక్ష్మీనారాయణ, పారిచర్ల వెంకటరమణ, మాచర్ల అనిల్, బల్ల హరి, లింగాల చంటి, క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు ఏజెంట్లు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

నేడు నేతన్న నేస్తం

ప్రజాశక్తి - కలెక్టరేట్

వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం కింద చేనేత వృత్తిదారులకు ఆర్థిక సహాయ కార్యక్రమం శుక్రవారం జరుగుతుందని జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి ఐ.ధర్మారావు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఈ పథకాన్ని తిరుపతి జిల్లా వెంకటగిరిలో శుక్రవారం ప్రారంభిస్తున్నారని ఆయన చెప్పారు. ఐదో విడత కార్యక్రమంలో జిల్లాలో 212 మంది రూ.24 వేలు చొప్పున రూ.50.88 లక్షలు ఆర్థిక సహాయం పొందనున్నారని ఆయన వివరించారు.

పారదర్శక పాలన అందించేందుకే సచివాలయ వ్యవస్థ

ప్రజాశక్తి - సీతంపేట

ప్రజలకు పారదర్శక పాలన అందించాలని, వారి ఇంటి వద్దకే పాలన తీసుకురావాలనే సదుద్దేశంతో ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిందని పాలకొండ ఎమ్మెల్యే వి.కళావతి అన్నారు. మండలంలోని సోమగండిలో సుమారు రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు సత్వరమే అందుకోవడానికి సచివాలయాలు ఉపయోగపడతాయన్నారు. అనంతరం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 942 మందికి 11 రకాల ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి బిడ్డిక ఆదినారాయణ, స్థానిక సర్పంచ్ సవర రుతోని, కిరప సర్పంచ్ సవర సరస్వతి, ఎంపిటిసి సవర చంద్రశేఖరరావు,కో ఆప్షన్ సవర లక్ష్మి, మండల కన్వీనర్ సుమిత్ర, పలువురు సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి - పాలకొండ రూరల్

బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని పాలకొండ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వ్యవస్థాపన దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మేనేజర్ ప్రతాప్కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది, ఖాతాదారులు సమీక్షంలో వ్యవస్థాపన దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూబ్యాంక్ నుంచి ఎటువంటి సేవలు కావాలన్నా బ్యాంక్ ఆఫ్ బరోడా పాలకొండ శాఖ మంచి సేవలు అందిస్తుందన్నారు. విజయ బ్యాంక్ నుంచి బ్యాంక్ ఆఫ్ బరోడాకి విలీనం చేశామన్నారు. నేస్తం పాలకొండలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఆర్థికంగా లావాదేవులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా బిల్లింగ్ యజమాని కె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఎల్.అశోక్. మహమ్మద్ షష ద్దీన్, ఆర్. శ్రీనివాసరావు, ఎం. రాజేష్ కష్టమర్లు పాల్గొన్నారు.

మహిళలకు అండగా 'మహాశక్తి'

ప్రజాశక్తి బిపార్వతీపురం రూరల్

రాష్ట్రంలో జగన్మోహన్రెడ్డి కొనసాగిస్తున్న అరాచక పాలన ముగిసి టిడిపి అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలబడతామని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బొబ్బిలి చిరంజీవులు అన్నారు. మండలంలోని జమదాలలో మహాశక్తి పథకం ప్రచార రథాన్ని మాజీ చైర్పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా నిరుద్యోగులు అభ్యున్నతికి ఈ పథకంలో భాగంగా తల్లికి వందనం' పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఏటా రూ.15వేలు ఇస్తామని, ఆడబిడ్డ నిధి నుంచి 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలా రూ.1,500, 'దీపం' పేరుతో ప్రతి ఇంటికి ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించనున్నట్టు తెలిపారు. యువగళం పేరిట రాష్ట్రంలో 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. ప్రతి రైతుకు ఏటా రూ.20వేలు ఆర్థిక సాయం ,ఇంటింటికీ మంచి నీరు" పథకం కింద ప్రతి ఇంటికీ రక్షిత త్రాగు నీటి కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.

ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించాలి

పోలింగ్ బూతుల వారీగా జాబితాలను ఇంటింటికి వెళ్లి పరిశీలించాల్సిన బాధ్యత సంబంధిత పరిశీలకులదేనని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి జగదీష్ అన్నారు. గురువారం నియోజకవర్గ కార్యాలయంలో ఇన్చార్జి బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో జరిగిన ఓటర్ వెరిఫికేషన్ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బిఎల్ఒలతో కలిసి ఇంటింటికి వెళ్లి శిక్షణలో అవగాహన చేసుకున్న విధంగా ఓటర్ల జాబితాను పరిశీలించాలని అన్నారు. కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు జి.రవికుమార్, డి.మోహన్రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ డి.శ్రీదేవి, అరకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు జి.వెంకటనాయుడు, కౌన్సిలర్లు టి.వెంకట్రావు, బడే గౌరినాయుడు, కోలా మధు సరిత, నాయకులు ఉదయభాను, కోల వెంకట్రావు, కె.ప్రదీప్, జె.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రసాయన ఎరువులు తగ్గించాలి

ప్రజాశక్తి - సీతానగరం

రసాయనిక ఎరువులను తగ్గించటంతో పాటు నేల ఆరోగ్యం కాపాడడంలో పచ్చిరొట్ట ఎరువులు కీలకమైన పాత్ర పోషిస్తాయని మండల వ్యవసాయాధికారి ఎస్.అవినాష్ అన్నారు. మండలంలోని కె.వెంకటాపురం వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖరీఫ్ పంట కాలానికి ముందే జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట ఎరువులు సాగు చేయడం వల్ల భూసారం పెరుగుతుందన్నారు. వరి సాగులో నారుమడి యాజమాన్యం చాలా కీలకమని, మడి తయారు, విత్తనశుద్ధి, తెగుళ్ల నివారణ జాగ్రత్తలు తీసుకుంటే నారు ఆరోగ్యంగా పెరుగుతుందని తెలిపారు. కంది విత్తనాలు గట్లపై వేసుకుని అధిక ఆదాయం పొందాలన్నారు. అంతేకాక వరిచేలకు తెగుళ్ళ, క్రిమికీటకాలు సోకకుండా ఉండేందుకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రి-బ్యాలెట్ బాక్స్ పద్ధతి నిర్వహించారు. కార్యక్రమంలో పొలంబడి రైతులు, గ్రామ పెద్దలు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.